# ఆక్రోశం

సూర్యదేవర రామ్‌మోహన్‌రావు-

"SUCCESS IS THE WARMTH THAT YOU GET IN THE FRVIT OF YOUR WORK OR IN THE FRVIT OF YOUR EFFORTS. IT FILLS YOU UP WITH A WARMTH AND YOU WINK AT YOUR SELF, YOU SMILE AT YOUR SELF. YOUR DON'T NEED TO SHARE IT WITH ANY BODY, AND IT'S NOT "HA, HA' IT'S JUST WARMTH

** ** ** **

హైదరాబాద్, జూబ్లీహిల్స్.........

సాయంత్రం అయిదు ఆరు గంటల మధ్య సూర్యుడు పడమడి కొండల్లో అస్తమించడానికి

సిద్ధంగా వున్నాడు.

అపోలో హాస్పిటల్........

హాస్పిటల్లోని ఆపరేషన్ రూమ్ ముందున్న విశాలమైన వరండాలో నలభై ఏళ్ళ వ్యక్తి రామాంజనేయులు టెన్షన్‌తో పచార్లు చేస్తున్నాడు. తనకు పుట్టబోయేది కొడుకా? కూతురా?

కొన్ని క్షణాల్లో తెలిపే ఆ విషయం కోసం వుద్వేగం వూగి పోతున్నాడు.

ఆపరేషన్ రూమ్ డోర్ తెరచుకుంది.

రాజహంసల్లాంటి ఇద్దరు నర్సులు బయటికొచ్చారు వాళ్ళని చూడగానే రామాంజనేయులు ఆత్రుతగా వాళ్ళ వైపు అడుగు వేశాడు. కానీ అతన్ని ఆ నర్సులు పట్టించుకోలేదు. గబగబా నడుచుకుంటూ ముందుకు వెళ్ళిపోతున్న ఆ నర్సులవైపు అయోమయంగా చూశాడతను.

పది నిమిషాలు గడిచాయి.

ఆపరేషన్ రూమ్‌లోంచి డాక్టర్ బయటికొచ్చాడు. డాక్టర్ బయటికి అడుగు పెట్టిన మరుక్షణం రామాంజనేయులు చిరునవ్వు లేని ముఖంతో డాక్టరు ముఖంవైపు చూసి అడిగాడు.

"మగా, ఆడా డాక్టర్? నేను లోనికి వెళ్ళొచ్చా" అలా అడుగుతున్న రామాంజనేయులు ముఖంలోకి డాక్టర్ తేరిపార చూశాడు.

"మీరు లోనికి వెళ్ళేముందు మీకో విషయం చెప్పాలి. ఆ విషయం మీకు యిబ్బంది. కలిగించేదిగా మీక వుండొచ్చు" డాక్టర్ మాటలకు రామాంజ నేయులు గుండె భయంతో గుబగుబలాడింది.

"వాట్ డాక్టర్... వాట్ హేపెండ్... ఏమైంది... చెప్పండి డాక్టర్... " తడారిపోయిన

గొంతుతో అడిగాడు రామాంజనేయులు.

"ఐ మస్ట్ ప్రిపేర్ యూ ఫర్ ఎ షాక్ ......మీకో అబ్బాయి పుట్టాడు. గుడ్ కలర్.....కానీ హి వజ్ బార్న్ విత్ బార్న్ అవుట్ ఇయర్స్ చెవులు లేకుండా పుట్టాడు. చాలా విచిత్రమైన కేసు......చెవులు ఏర్పడటానికి అవసరమైన మౌలికమైన పరిమాణాలు అతని మెదడులో ఏర్పడలేదు. ఫ్యూచర్లో కూడా ఏర్పడతాయన్న నమ్మకం లేదు. బ్రతుకుంతా విలక్షణమైన ముఖ స్వరూపంతో, చెముడుతో వుండాల్సిందే తప్పదు"

డాక్టర్ మాట వినగానే ముందు బిత్తరపోయారు రమాంజ నేయులు.

"అసలు......వినికిడి జ్ఞాపకం వుండదా డాక్టర్?" పేలవమైన ముఖంతో అడిగాడతను.

"అంతేకదా! మెడికల్ హిస్టరీలో లక్షమందిలో ఒకరు ఇలా పుట్టడానికి అవకాశం వుంది.

నాకు తెలిసి, ఇటీవల కాలంలో ఇలాంటి కేసును చూడలేదు. ఇలాంటి సమయంలో గుండె నిబ్బరంతో వుండాల్సింది తల్లి, దండ్రులే........తనకున్న లోపంవల్ల మానసికంగా కుంగిపోకుండా మీ అబ్బాయిని జాగ్రత్తగా చూసుకోవాల్సింది, పెంచి పెద్ద చేయాల్సింది మీరే" చెప్పాడు. డాక్టర్.

రామాంజనేయులు మరి మాట్లాడలేదు. నేరుగా ఆపరేషన్ రూమ్‌లోకి నడిచాడు.

ఉయ్యాల్లో అమాయకమైన పసికందు. చెవులు లేకుండా!

ఆ పసికందు వైపు అలా చూస్తున్నాడు. రామాంజనేయులు.

ఇరవై సంవత్సరాలు గడిచాయి.

తన లేబరేటరీలోంచి గాభరాగా బయటికొచ్చాడు డాక్టర్ సంజీవి అతని చేతిలో ఎక్స్‌రే

రిపోర్ట్ వుంది.

"మిరక్యులస్".......డాక్టర్ సంజీవి, సీతారామాంజనేయులు వైపు చూస్తూ అన్నాడు పక్కనే రామాంజనేయులు కొడుకు, ఇరవై ఏళ్ళ జానకీపతి డాక్టర్ వైపు, తండ్రి వైపు చూస్తున్నాడు.

"ఐ హేవ్ ఎక్స్‌రేడ్ దిస్ యంగ్ మేన్స్! హెడ్ ఫ్రమ్ ఎవ్వేరి పాజిబుల్ యాంగిల్ ఆండ్ ఎక్విప్‌మెంట్. మనిషి వినికిడికి అవసరమైన ఫార్మ్ ఆఫ్ హియరింగ్ ఎక్విప్‌మెంట్. మనిషి వినికిడికి అవసరమైన నిర్మాణం మెదడులో లేకపోయినా, అరవై అయిదు శాతం ఇతనికి వినికిడి సౌకర్యం ఏర్పడింది ఎలా జరిగిందో అర్థం కావడంలేదు కళ్ళు లేకుండా మనిషి చూడలేదు అలాగే చెవులు లేకుండా మనిషి వినలేదు. కానీ....... చెవులు సంబంధించిన ఏ అంగమూ ఏర్పడకుండా, నాడుల నిర్మాణం జరగకుండా.......వినికిడి శక్తి రావడం....... వండర్ ఇన్ ద వరల్డ్........ఈ కేసుని నేనిప్పుడే అమెరికన్ డాక్టర్స్ రిఫర్ చేస్తాను. అవసరమైతే ఇతన్ని తీసుకొని నేనే అమెరికా వెళ్తాను " చాలా ఎక్సయిటింగ్‌గా అన్నాడు డాక్టర్ సంజీవి.

తండ్రి ఎందుకలా నవ్వాడో కొడుక్కి మాత్రమే తెలుసు.

ఆ నవ్వులో కాలానికి ఎదురీది, దుస్సాధ్య మైన దానిని, సుసాధ్యం చేయగలిగానన్న ధీమా వుంది.

చెవి నిర్మాణమే లేని దురదృష్టవంతుడు తన కొడుకులో చెవిటి తనం లోపాన్ని సగానికి పైగా తగ్గించగలిగానన్న ఆత్మవిశ్వాసం వుంది.

మెడికల్ శాస్త్రానికి అందని ఒక విచిత్రంగా వున్న కొడుకు జానకీపతి మామూలు మనిషిలా ఏ యంత్రం సహాయమూ లేకుండా వినగలడానికి కారణం ఏమిటి?

ఈ సమస్యను కాలం పరిష్కరించిందా?

అదృష్టవశాత్తూ జరిగిందా?

మెడికల్ చరిత్రలోనే కాదు మానవ చరిత్రల్నే జరిగిన యీ అద్భుతానికి కారణం ఏమిటి?

ఇక్కడ కాలం గెలిచిందా? అదృష్టం గెలిచిందా?

ఆలోచించడానికి ఇది చిన్న ప్రశ్న. కానీ మహావృక్షం వునికిని కారణమైన ఓ చిన్న విత్తనం లాంటి ప్రశ్న.

"Whenever we find leadership and great achievement at any level of life , In any calling or occupation, We recognize that it is founded upon a positive mental attitude."

* * * * *

అధునిక ప్రపంచంలో ఒక వ్య క్తి గుర్తింపుకు ప్రధాన కారణం. ఆ వ్య క్తి సాధించిన విజయం. ప్రపంచం దృష్టిలో విజయం అంటే ఏమిటి? ఒలింపిక్ గేమ్స్‌లోనో,వింబుల్డన్ గేమ్స్‌లోనో గోల్డ్ మెడల్ సాధించడమా? లక్షలతో వ్యాపారం చెయ్యడమా? కోట్లాడి రూపాయల్ని తెలివితేటలతో సంపాదించడమా? ఆయ రంగాలలో పేరు ప్రఖ్యాతులు పొందడమా? ఉదాహరణకు రాజకీయ చరిత్రలో ఒక సాధారణ కార్య కర్తస్థాయి నుంచి, ఎమ్మెల్యే,ఎంపి, ప్రైమ్ మినిష్టర్ స్థాయికి ఎదగడం ఒక వ్య క్తి సాధించిన సక్సెస్‌కి నిదర్శనం. అలాగే రోడ్డుపక్కన చిత్తుకాగితాలు ఏరుకునే వ్య క్తి తన ఆత్మవిశ్వాసం ద్వారా కోట్లకు పడగలెత్తి, బిజినెస్ మాగ్నెట్ కావడం విజయానికి చిహ్నం.

అనర్గళంగా ఉపన్యసించగలిగిన ఒక బహుభాషావేత్త తన ప్రతిభ ద్వారా ప్రపంచ ప్రఖ్యాతి సాధిస్తాడు. లక్షలు గడిస్తాడు మాటలు రాని మూగవాడు కూడా తన సర్వశక్తుల్నీ కూడదీసుకుని తన ప్రతిభను నిరూపించుకుంటాడు లక్షలుగడిస్తాడు.

ఎందరో, ఎందరో తమ తమ పరిధుల్ని, ప్రతిభను ఆధారం చేసుకుని సక్సెస్‌కు గుర్తులుగా నిలుస్తారు. కృషి, పట్టుదల, నిరంతర సాధన.......ఆ వ్య క్తి దిగ్విజ గుర్తులుగా మూల స్తంభాలుగా నిస్తాయి.

అయితే సక్సెస్ అంటే ఏమిటి?

లక్షల సంపాదనే సక్సెస్‌కు కొండ గుర్తా?

సక్సెస్ అంటే డబ్బేనా? సక్సెస్‌ను కొలిచే సాధనం కేవలం డబ్బేనా? కాదు! కాదని చెప్తోంది మానవచరిత్ర.

మహాత్మాగాంధీ, బిర్లాలను తీసుకుంటే ఇద్దరూ వేర్వేరు దారుల్లో విజయాన్ని వరించిన వాళ్ళే గాంధీ సాధించిన విజయం నాయకత్వానికి సంబంధించినది ఇక్కడ కొలబద్ద డబ్బు కాదు. వ్య క్తిత్వం బిర్లా విజయం  మేధస్సుకు సంబంధించినది ఇక్కడ కొలబద్ద వ్య క్తిత్వం కాదు.

డబ్బు

సక్సెస్ ఏది నిర్వచనం? కాలమా? అదృష్టమా?

శతాబ్దాల ప్రపంచ చరిత్రకు మూలబిందువు మనిషి ఆ మనిషి నడకకు, జీవనయాత్రకు రెండు పాదాల్లాంటివి కాలం, అదృష్టం ఎంతటి నియంత అయినా కాలాన్ని శాసించలేడు. ఆదృష్టాన్ని వరించలేడు.  అనాదిగా కాలానికి, అదృష్టానికి మధ్య అనంత సమరం జరుగుతూనే వుంది.

రెండు నిరంతర, సమాంతర రేఖల్లాంటి కాలం, అదృష్టాల శిఖరాగ్రమీద ఒంటికాలితో నిల్చున్న వ్య క్తి మనిషి.

కాలం అదృష్టాన్ని శాసించగలదా?

అదృష్టం కాలాన్ని నియంత్రించగలదా?

ఉదాహరణకు అపార మేధస్సు కల ఒక వ్య క్తి ఇంధనం ధర రోజురోజుకు పెరుగుతున్న పరిస్థితులకు భిన్నంగా అతితక్కువ ఇంధనంతో నడిచే కారుని కనిపెట్టాడు.  కానీ అతనికి కాలం  అనుకూలించలేదు.  అదే సమయంలో ఇంధనం ధర బాగా తగ్గిపోయింది.

అలాగే ఇంకొక పరిశోధకుడు ఒక గొప్ప విషయాన్ని కనిపెట్టాడు.  దానిని ఆ వారంలో పత్రికల ద్వారా, లోకానికి వెల్లడిచేద్దామనుకున్నాడు.  కానీ అతనికి కూడా కాలం అనుకూలించలేదు.  ఆ వారంలోనే న్యూస్ పేపర్లు సమ్మె కాలంగా పనిచేయలేదు.

అలాగే అదృష్టం.........

ప్రఖ్యాత సైకాలజీ ప్రొఫెసర్ హేన్స్ హైసెంక్ డిగ్రీ చదవటానికి మామూలుగా కాలేజీ వెళ్ళాడు అతను కోరుకున్న సబ్జెక్టులో సీటు దొరకలేదు ఆ కారణంగా ఒక సంవత్సరాన్ని వృధా చేయడం ఇష్టంలేక, ఖాళీగా వున్న సైకాలజీని సబ్జెక్టుగా తీసుకున్నాడు.  సైకాలజీలో తనొక గొప్ప ప్రొఫెసర్‌ని అవుతానని హైసెంక్ ఎప్పుడూ వూహించలేదు.  ఇది తన అదృష్టమే అంటాడతను.

అదృష్టానికి ఇంకో ఉదాహరణ!

ప్రఖ్యాత హిందీ నటుడు, కీర్తి శేషుడు రాజ్‌కపూర్ క్లాస్ బోయ్‌గా పనిచేసి, అగ్రశ్రేణి నటుడుగా, నిర్మాతగా ఎదిగాడు. రాజ్‌కపూర్ ద్వారా హిందీ చలనచిత్ర రంగానికి అద్భుతమైన

ఉపకారణ జరిగింది. దాదాపు నలభై ఏళ్ళక్రితం రాజ్‌కపూర్ హైద్రాబాద్ వచ్చాడు. ఓ హెయిర్ కటింగ్ సెలూన్‌కి వెళ్ళాడు. అందులో ఇద్దరు వ్యక్తులు పనిచేస్తున్నారు. ఒక వ్య క్తి జుత్తు కత్తిరుస్తుంటే, రెండో వ్య క్తి తబలా వాయిస్తున్నాడు.

రాజ్‌కపూర్ వాళ్ళిద్దరినీ తన వెంట బొంబాయి తీసుకెళ్ళాడు. వాళ్ళిద్దరూ ఎవరో తెలుసా?

ప్రముఖ సంగీత దర్శకులు శంకర్-జైకిషన్‌లు!

సక్సెస్ క్రియేటివిటీ లాంటిది. నిర్వచనం చెప్పటం కష్టం సక్సెస్ వ్య క్తిగతం కావచ్చు, సామూహికం కావచ్చు. అలాగే సృజనాత్మకత వ్య క్తిగతమ కావచ్చు, సామూహికం కావచ్చు కానీ ఆటి ఫలితాలు, ప్రయోగాలూ భిన్నంగా వుంటాయి.

ఒక వ్య క్తి సాధించిన విజయంలో అదృష్టం కూడా వుండొచ్చు.......కానీ అదృష్టం విజయం కాదు! అదృష్టవంతులు విజేతలు కారు!

ఉదాహరణకు- అనూహ్యమైన పరిస్థితులల్లో ప్రధాని పదవిని చేపట్టిని పి.వి. నరసింహారావు విజేత కాదు, అదృష్టవంతుడు మాత్రమే! ప్రస్తుతము పదవి లేకపోయినా, అంచెలలంచెలుగా తన ప్రతిభను నిరూపించుకుంటున్న పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అధినేత బెనజీర్ భుట్టో విజేత!

ఒక వందమంది స్త్రీ, పురుషుల్ని ఒకేచోట సమావేశపరచండి వయసు, అనుభవం, విద్యాధిక్యత, ప్రతిభ, మేధస్సు అందరిలోనూ ఒకటే! అందరికీ అప్పగించిన పనొక్కటే! కానీ ఆవందమందిలో ఇద్దరు మాత్రమే విజయాన్ని సాధిస్తారు. విజేతలుగా నిలుస్తారు. ఫలితాలు సాధిస్తారు. విశ్లేషకులు చెప్పిన ప్రకారం, ఆ ఇద్దరే విజయమ సాధించటానికి కారణం."The all acted in the same way, the timing of their Actions was Diffrent.

సక్సెస్ గాంబ్లింగ్ కాదు. టాలెంట్ ద్వారా, లక్ ద్వార సక్సెస్ చేతికి అందదు.

టాలెంటు వున్న వ్యక్తులు చాలామంది అనామకులుగా మిగిలిపోవడం. మనం చూస్తూనే వున్నాం, అకస్మాత్తుగా కోటిరూపాయలు లాటరీ ద్వారా, గుర్రపు పందాల ద్వారా, ఇతర గాంబ్లింగ్స్ ద్వారా సంపాదించిన వ్యక్తులు కొన్నాళ్ళు మతాబుల్లా వెలిగి కనుమరుగైపోవడం మనకు తెలుసు.

మన టాలెంటే మనల్ని ఎప్పుడో ఒక్కప్పుడు ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుందని చాలామంది భావిస్తారు. వెతుక్కుని వచ్చే లక్ కోసం, కలిసివచ్చే కాలం కోసం ఎదురుచూస్తుంటారు.

అలాంటి వాళ్ళకోసం ఫలితం ఆ లక్, ఆకాలం, జీవితకాలం కూడా రావు.

ప్రయత్నం లేనిదే ఫలితం లభించదు. కొంతమంది ప్రయత్నాన్ని ప్రారంభిస్తారు. ఏదో ఒక తప్పు జరిగిన వెంటనే ఆ ప్రయత్నాన్ని విరమించుకుంటారు. తప్పటడుగు లేనిదే మనిషి నడక నేర్వాలేదో. తప్పు జరగనిదే మనిషికి జీవితం కూడా లేదు.

అలాగే చాలామందిలో Natural Talents, Hidden Talentsవుంటాయి. ఆ టాలెంట్సుకు ఎప్పుడో ఒకప్పుడు గుర్తింపు వస్తుందని వాళ్ళు భావిస్తూ ఎదురుచూస్తుంటారు.ప్రయత్నం లేని టాలెంటు యిచ్చే ఫలితం సున్న! తమలోని టాలెంటుని గుర్తెరిగి, నిరంతరం అభ్యాసం చేయనివాడు, ఆ టాలెంటు మనిషిలో గర్వాన్ని, అహంకారాన్ని పెంచి, మనిషి పతనానికి కారణమౌతుంది.

మేథమెటిక్స్‌లో అపారమైన ప్రజ్ఞను కనబరిచే శకుంతలాదేవి ఎంతటి కష్టసాధ్య మైన చిక్కు లెఖ్ఖనైనా బ్రెయిన్‌లోనే కాలిక్యులేట్ చేసి పరిష్కరిస్తుంది.!

నీకూ అలా పరిష్కరించాలని వుంటుంది. కానీ పరిష్కరించలేవు! వెంటనే నువ్వు చేయాల్సిందీకాగితాన్ని, పెన్నుని తీసుకొని పరిష్కరించడానికి పూనుకోవడమే! లేనిపక్షంలో కంప్యూటర్‌ని ఆశ్రయించడమే! కాగితాన్ని, పెన్నుని తీసుకోవడంగాని, కంప్యూటర్‌ని ఆశ్రయించడంగాని ని శక్తిని కించపరుచుకోవడం కాదు, ఏదో రకంగా నీప్రయత్నాన్ని ప్రారంభించడం!

గుర్రంలా నువ్వు పరుగుతియ్యాలని కోరుకుంటున్నప్పుడు, ముందు పరిగెత్తడం నేర్చుకోవాలి ఒకేసారి గుర్రంల ఎగరాలనుకున్న ప్రతివాడూ బోర్లాపడట ఖాయం!

Every thing you Desire
Is with your Reach

అధునిక సమాజంలో జీవించే తొంభై శాతం మంది ప్రజలకు బ్రతుకు వడ్డించిన విస్తరి కాదు.....వెండి చెంచా కూడా కాదు!

ఆశావహమైన జీవితాన్ని, సక్సెస్‌ఫుల్ జీవితాన్ని కోరుకునే ప్రతివాడూ సున్నా దగ్గరే ప్రారంభమౌతాడు.

జీవన మహాసముద్రానికి కేంద్రం బిందువే!

లెక్కల్లో వెనక అంకెల బట్టి బిందువుకు విలువ! జీవితంలో బిందువుకు ముందు నిలిచేది మనిషి కృషి!

ఆ కృషికి నేపథ్యం కాలం, అదృష్టం!

కాలం, అదృష్టాలలో మనిషి ఏది ముఖ్యం?

బిలియన్ డాలర్ లాంటి ఈ ప్రశ్నకు జవాబు వుహించగలరా?

Do not believe that more and more self analysis is better and better!

ఈ విషయాన్న కూడా మరిచిపోకూడదు.

* * * * * * * *

స్పెయిన్ దేశం.............

కోస్టాడీ సోల్ నగరానికి రెండువందల మైళ్ళ దూరంలో వుంది.. ఆ సముద్రం

భారత కాలమానం ప్రకారం......

సరిగ్గా సాయంత్రం నాలుగు గంటలైంది.

మూడు వేపులా చిక్కని నీలపు సముద్రం- ప్రక్కన కోస్టాడీసోల్ బీచ్ ఏరియా, ఆ ప్రక్కనే ఎయిర్‌పోర్టు......

దాదాపు వందమైళ్ళ విస్తీర్ణంలో,ఖరీదైె పగడంలా మెరుస్తోంది ఆ ఎయిర్ పోర్టు

ఆ ఎయిర్‌పోర్టులో ప్రతి పదిహేను నిమిషాలకు రాయల్ ఫ్లైట్స్ చార్టర్డు ఫ్లైట్స్, స్పెషల్ హెలికాప్టర్స్ వచ్చి ఆగుతున్నాయి.

వాటిల్లోంచి దిగుతున్న అతి ఖరీదైన అతిథులనూ అక్కడున్న వ్యక్తులు అతి గౌరవంగా రిసీవ్ చేసుకుంటున్నారు.

ఆ స్పెషల్ ఎయిర్ పోర్టుకు సమీపంలోనే వుంది. మార్బెల్లా టౌన్!